
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 31 మార్చి 2025 | పేజీలు 8

## ఉగాది మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన భవన్‌లో జరిగిన ఉగాది మహోత్సవ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, మన సంస్కృతీ సంప్రదాయాలకు మన జీవన విధానానికి ప్రతీక ఐన ఉగాది అందరి జీవితాలలో కొత్త ఆలోచనలు, విజయాలతో, సుఖసంతోషాలతో ఈ తెలుగు సంవత్సరం ఉండాలని కోరుకుంటున్నట్లు మేయర్ తెలియజేశారు.

## రంగనాథుని సేవలో మంత్రి నారాయణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేట లోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ దంపతులు ఉదయం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులను కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు ఆహ్వానించి శ్రీ స్వామి వారి దర్శనం చేయించి తదుపరి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనం చేసి ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పెన్నానది వద్ద పెన్నా ఘాట్‌ను పరిశీలించిన నారాయణ ఘాట్‌కు సంభందించిన పనులను సంబంధిత అధికారులు నాలుగు నెలలు లోగా ఘాట్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు క్షేమాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ముస్లిం సోదర సోదరీ మణులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రంజాన్ శుభాకాంక్షలు : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్ అని ఆదివారం ఒక ప్రకటనలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆధ్యాతిక్మ చింతనతో, దానధర్మాలు చేస్తుండడం ద్వారా సహాయ క్షమాగుణాలు అలవరుతాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు చేపట్టే కార్యక్రమాలు యావత్ సమాజానికి ఎంతో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. నెలవంక దర్శనమియడంతో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇరుకళల పరమేశ్వరి అమ్మవారికి సారె



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంగనాయకుల పేటలో వేంచేసియున్న తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నుండి శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించారు. తదుపరి సాయంత్రం పంచాగ శ్రవణం కార్యక్రమం జరిగింది. తదుపరి సాయంత్రం 7గంటలకు పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొమ్మనలేక పొగ పెడుతున్నారు !



మెట్ట ప్రాంతానికి అనువైన పంట వర్జీనియా పొగాకు సాగు. ఆ పంట పండి గిట్టుబాటు ధరలు లభిస్తేనే ఆ రైతులు జీవించాల్సిన పరిస్థితి. ఎటువంటి జల వనరులు లేని తరుణంలో మెట్ట ప్రాంతంలో పొగాకు పంటను గత ఏళ్ల తరబడి నుండి సాగును చేసుకుంటూ వస్తున్నారు. గిట్టుబాటు ధరల్లో వ్యత్యాసాలు ఉన్న నష్టాలు లాభాలు చవిచూసిన పంట సాగును మాత్రం మరవలేదు ఆ మెట్ట రైతాంగం. నీటి ఆధారం లేదు కనుక వర్జీనియా పొగాకు మాత్రమే ఆ ప్రాంతంలో పండుతుంది. గత రెండు సంవత్సరాల నుంచి రికార్డు స్థాయిలో గిట్టుబాటు ధరలు లభించినప్పటికీ ఆశతో ప్రస్తుత ఏడాది విస్తీర్ణాన్ని పెంచారు. ఇంకేముంది వారి ఆశలు అడియాశలు అయ్యాయి. ఫలితంగా వేలం ప్రారంభం నుంచి కొనుగోళ్లు జరుగుతున్న తరుణంలో గరిష్ట దర పెరగకపోక వేలం కేంద్రానికి తీసుకెళ్లిన బేళ్లు కూడా విని తిరిగి వస్తుండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. దీంతో పాటుగా వేలం ప్రారంభం నుంచి వ్యాపారస్తుల్లో పోటీతత్వం కూడా శూన్యం అవ్వడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే...

- పెరగని పొగాకు ధర
- వ్యాపారస్తుల్లో పోటీతత్వం శూన్యం
- వేలం నుంచి వెనుతిరుగుతున్న బేళ్లు
- ఆందోళనలో రైతులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని పొగాకు రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. మేలురకం పొగాకును వేలం కేంద్రానికి తీసుకు వెళ్తున్నప్పటికీ ఆ బేళ్లు వెను తిరుగుతుండడంతో రైతులు అయోమయంలో పడ్డారు. పొగాకు కొనుగోళ్లలో పాల్గొనే వ్యాపారస్తుల సంఖ్య కూడా పెరగక పోగా కిలో గరిష్ట పొగాకు ధర కూడా నిలకడగా ఉంటూ రైతులను నష్టాలు పాలు చేస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఈ నెల 19న కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ప్రస్తుత ఏడాది డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలో 2069మంది రైతులు 1738 బేరంలకు సరిపడు పొగాకును అమ్మేందుకు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చింది. అందుకు గాను 5861 హెక్టార్లలో 7.43 మిలియన్ కేజీలకు రైతులకు అనుమతి ఇచ్చింది. వేలం ప్రారంభమైన మొదటి రెండు రోజులు వేలానికి వచ్చిన

-మిగతా 2లో

మూలస్థానేశ్వరుని దేవస్థానంలో..

# ఉగాది వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం నుండి ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితులచే మహా రుద్రాభిషేకం శ్రీ స్వామివారికి పూలంగి సేవ నిర్వహించారు. ఉభయకర్తలుగా మొదెం సత్యనారాయణ గుప్తా పూర్ణిమా దంపతులు వ్యవహరించారు. శ్రీ భువనేశ్వరి అమ్మవారి కి వివిధ రకాల పండ్లు కూరగాయలతో శ్రీ స్వామి వారి భక్త బృందం వారిచే శాఖాంబరి అలంకారం చేశారు. సాయంత్రం దేవస్థానం వారిచే ఆధ్యాత్మిక భాస్కర డాక్టర్ కోట రాధాకృష్ణమూర్తి పంచాంగం వినిపించారు. రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు అన్నదాన కార్యక్రమం జరిగినది. ఉదయకర్తలుగా కంది విజయ భాస్కర్ రెడ్డి (కేవీఆర్) అరవింద దంపతులు వ్యవహరించారు. పుష్పయాగంకు ఉభయకర్తలుగా శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల వారు వ్యవహరించారు. 9 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల పేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అన్నిటిని కార్య నిర్వహణ అధికారి అరవ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు. భక్తులు విశేషంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## నగరంలో నేమ్ బోర్డు లేని స్ట్రీట్‌లు




**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో నేమ్ బోర్డులు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని స్ట్రీట్‌లలో అధికారులు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు పడే అవస్థలు వర్ణాతితం. నగరపాలక సంస్థ పరిధిలో 54వ డివిజన్ లుఉన్నాయి. వాటిలో చాలా స్ట్రీట్‌లలో కొన్ని ప్రాంతాల్లో స్ట్రీట్లకు పేర్లు అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆయన ప్రాంతాలకు సంబంధించి నేమ్ బోర్డులు లేకపోవడంతో వారు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిధిలోని మురికివాడల్లో కనీసం ఆయావీధులకు సంబంధించి పేర్లు ఉండే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. కొన్ని డివిజన్లో వీధులకు సంబంధించి పేర్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ప్రజలు ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చిన ఆర్డర్‌కు సంబంధించి తెచ్చే వ్యక్తి ఆ వీధులకు సంబంధించి నేమ్ బోర్డులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్ సంబంధించి ఆ డివిజన్లోని ప్రతి ప్రాంతానికి నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినప్పటికీ చాలాచోట్ల అధికారులు వీధులకు సంబంధించి ఆ వీధి పేరు తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. నగరంలోని 33, 34వ డివిజన్‌లలో వెంగళరావు నగర్ ప్రాంతంలోని ఏ బ్లాక్ బి బ్లాకు ఉన్నాయి. అదేవిధంగా

-మిగతా 2లో

# వైభవంగా ఉగాది పర్వదిన వేడుకలు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం మండలంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ సంఘాలు ఉగాది పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవ రాయులు, తిమ్మరుసు, తెనాలి రామకృష్ణుడు వేష ధారణలు, ఉగాది పచ్చడి, గోమాతలతో పట్టణ పురవీధుల గుండా రంగనాయకులస్వామి ఆలయం వరకు మేళతాళాల నడుమ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రంగ నాయకుల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాగశ్రవణం చేశారు. వేషధారులు ఉదయగిరిలో అలనాటి శ్రీకృష్ణదేవరాయుల పరిపాలన వైభవాన్ని ప్రస్తావిస్తూ నాటి కట్టడాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. మండలంలోని గండిపాళెం, కుర్రపల్లి, బిజ్జంపల్లి, అప్పసముద్రం, కొండాయ పాళెం, ఆర్లపడియ, గుడినరవ, చెరువుపల్లి తదితర గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించి పంచాగశ్రవణం చదివి వినిపించారు. షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైయస్సార్ విగ్రహం వద్ద.. టీడీపీ జెండా ఏర్పాటు చేయడం సరికాదు : షాహుల్



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : బుచ్చిరెడ్డి పాళెం పట్టణం లోని వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న వైసిపికి చెందిన జెండా ఆవిష్కరణ పోల్ పై టిడిపి జెండాను ఏర్పాటు చేయడం సరికాదని వైసిపి పట్టణ అధ్యక్షుడు షాహుల్ అన్నారు. తమ పోల్‌పై టిడిపి జెండాను ఎగరవేసి అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలుగు తమ్ములు స్పందించి తొలగించాలని, లేకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు : ఆనం దంపతులు



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : త్యాగాలకు ప్రతీక అయిన రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు.

## రాష్ట్ర బూత్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఎం.శ్రీనివాస్ రెడ్డి



వింజమూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన కలిగిరి వైసీపీ సీనియర్ నాయకులు మొలకా శ్రీనివాసుల రెడ్డి ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పదవి నాకు రావడానికి సహకరించినందుకు శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందన తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

సీతారామపురం, మేజర్‌న్యూస్ : మండల జనసేన పార్టీ ఇంచార్జ్ భోగినేని కాశీ రావు గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం మండలం సోదరులకు బస్టాండ్ సమీపంలోని మసీదు వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భోగినేని కాశీ రావు గాంధీ మాట్లాడుతూ.. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు ఏపీ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భోగినేని కాశీ రావు ఆదేశాల మేరకు ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హిందూ ముస్లిం భాయి, భాయి, అని జరుపుకునే ఒక పవిత్రమైన పండుగ రంజాన్ పండుగని తెలిపారు. ఈ పండుగను ప్రతి ఒక్క ముస్లిం ఘనంగా జరుపుకోవాలని, ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని తెలిపారు.

# పొమ్మన లేక 'పొగ' పెడుతున్నారు !





(మొదటి పేజీ తరువాయి)

అన్ని బేళ్ళను కిలో గరిష్ట పొగాకు ధర 280 రూపాయలు ఇచ్చి వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. తదుపరి రోజు నుంచి కొన్ని బేళ్ళు 250 రూపాయలు కంటే తక్కువ ధర వెచ్చించి కొనుగోలు చేస్తూ వచ్చారు. దీంతో పాటుగా అంత పొగాకును కూడా వ్యాపారస్తులు కొనుగోలు చేయకుండానే వెనక్కి పంపేయడం ప్రారంభించారు. దీంతో రైతులు చేసేదేమీ లేక వారు వెచ్చించిన ధరలకే పొగాకును అమ్మి కొనుగోలు చేయని బేళ్లను ఇంటి ముఖం పట్టించారు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

**వ్యాపారస్తులు కుమ్మక్కు...**

పొగాకు కొనుగోళ్లలో పాల్గొనే వ్యాపారస్తులు కుమ్మక్కై రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వేలంలో వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి ఒకే ధరను గరిష్ట ధరను చూపించి పొగాకును కొనుగోలు చేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా వేలంలో తక్కువ కంపెనీల వ్యాపారస్తులు మాత్రమే పాల్గొని పొగాకును కొనుగోలు చేయడం విశేషంగా ఉందని రైతులు వాపోతున్నారు. బోర్డు అధికారులు మాత్రం కర్ణాటకలో కొనుగోళ్లు జరుగుతున్నందున వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొనలేకపోతున్నారని సమాధానం ఇస్తుండడంతో రైతులు నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాతావరణ పరిస్థితుల వల్ల ఆరుగాలం అష్ట కష్టాలు పడి పండించిన పొగాకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఆందోళన చెందక తప్పడం లేదు. ఇప్పటికైనా బోర్డు అధికారులు వ్యాపారస్తులతో చర్చలు జరిపి గరిష్ట, సరాసరి ధరలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

▶ నిరుపేదలకి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : మంత్రి పొంగూరు



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. నిరుపేదలకు ఎల్లప్పుడూ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు మెడికల్ కాలేజ్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని.. ఆదివారం 15 మంది లబ్ధిదారులకి రూ.17లక్షల 82వేల 382 విలువ చేసే చెక్కులను అందచేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఉగాది పండుగ పర్వదినాన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలో ఈ రోజున 15 మంది పేదలకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిందని ఆయన చెప్పారు. సీఎం సహాయనిధి ద్వారా లక్షల మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నిరుపేదలకి మంచి చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం రిలీఫ్ చెక్కులను సీఎం చంద్రబాబు లబ్ధిదారులకి అందచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దామా మహేష్‌ను బహిష్కరణ చేసిన ఎమ్మెల్యే

వింజమూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండాపురం మండలం సీనియర్ నాయకులు యారవ కృష్ణయ్యపై కొండాపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు దామ మహేష్ ఎమ్మెల్యే సమక్షంలో యారావ కృష్ణయ్యపై దామా మహేష్ దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దామా తీరుపై ఆగ్రహించి మందలిచ్చారు. శనివారం రాత్రి వింజమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్గకు ఇరువర్గాలను పిలిపించి యారావకృష్ణయ్యకు దామా మహేష్‌తో క్షమాపణ చెప్పించారు. మరో ఆరు నెలలపాటు కొండాపురం మండలంలో జరిగే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా దూరంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పార్టీకు తనకు చెడ్డ పేరు తెచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లో క్షమించనున్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని నేతలందరూ సమన్వయంతో తనతో కలిసి నడవాలని అప్పుడే నియోజవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు.

## ముగిసిన జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు

ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మత్స్య కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుంచి మల్లూరు గ్రామం కేంద్రంగా జరిగిన జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు కార్యక్రమాలు ఆదివారం నాటికి విజయవంతంగా ముగిసినవి. షెడ్యూల్ వారీగా నిర్వహించిన కార్యక్రమాల్లో వైద్య శిబిరాలు, ఆక్వా కల్చర్‌పై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తెలియజేస్తూ మొక్కల పెంపకం, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో చివరి రోజు జరిగిన కార్యక్రమంలో నీరు వృధాగా వాడకూడదన్న అంశం పైన గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ బాలసుబ్రమణియన్, కోఆర్డినేటర్ ధనపాల్, ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీ విద్య, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేమ్ బోర్డు లేని స్ట్రీట్‌లు

(మొదటి పేజీ తరువాయి)



ప్రగతి నగర్ ప్రాంతంలో ఏ బ్లాక్ బి బ్లాకు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సంబంధించి వారి బంధువులు, ఇతర ఏదైనా వాహనాలు మీరి అడ్రస్ కనుక్కోవాలంటే పడే అవస్థలు వర్ణనాతీతం. ఈ ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ ఇక్కడ ఆ వీధులకు సంబంధించిన వాటి పేర్లు తెలిపే బోర్డులు అధికారులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. నగరంలో ఇలాంటి ప్రాంతాలు చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని చోట్ల మాత్రమే అధికారులు వీధుల పేర్లు ఏర్పాటు చేసినప్పటికీ చాలాచోట్ల డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వీధుల పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇకనైనా అధికారులు నగరపాలక సంస్థ ప్రాంతంలోని 54 డివిజన్లో పూర్తిస్థాయిలో వీధుల పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో ఎల్ఐసి ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానాన్ని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా విశేష సంఖ్యలో పాల్గొని భక్తులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశంలో మేరకు డి.గోపాల కృష్ణయ్య, వేదపండిట్, ముదివర్తి హరనాథ్ కుమార్, అర్చక శ్రీ శ్రీశైలం సతీష్ కుమార్, అలంకార అర్చక వారికి విధి నిర్వహణలో వారు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో దేవస్థాన సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఉగాది పురస్కార ప్రదానం చేశారు. తదుపరి దేవస్థాన ఆస్థాన పురోహితులు గొల్లనపల్లి శ్రీధర్ శర్మ, గొల్లనపల్లి ప్రభాకర్ శాస్త్రి పంచాంగ శ్రవణం నిర్వహించారు. కోలాటం, నృత్య ప్రదర్శన కార్యక్రమం భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బుచ్చిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ పద సంచలనం



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి ఈ ఉగాదికి 100 సంవత్సరాలు అయినా సందర్భంగా ఆదివారం సాయంకాలం 4గంటలకు బుచ్చిరెడ్డిపాలెంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పద సంచలనం (ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్) జరిగింది. వివేకానంద స్కూల్ వద్ద ప్రారంభమై బైపాస్ రోడ్డు మీదుగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద నుండి రాజశేఖర్ రెడ్డి విగ్రహం మీదుగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి హాస్పిటల్ వద్ద, తిరిగి మరల రాజశేఖర్ రెడ్డి విగ్రహం మీదుగా చెన్నూరు రోడ్డు నుండి మమతా హాస్పిటల్ వీధిలో వివేకానంద స్కూల్ వద్దకు చేరుకున్నాం. ఈ సందర్భంగా విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముక్ వేములపాటి రవి మాట్లాడుతూ.. డాక్టర్ జి.రాష్ట్రీయ స్వయం సంఘ్ స్థాపించి 100సంవత్సరలు అయినా సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగరంలో పద సంచలనం జరిగిందన్నారు. డాక్టర్.జి.1925 సంవత్సరంలో ఏ ఆశయాల కోసం అయితే ఆర్ఎస్ఎస్ ను స్థాపించారొ అవి ఇప్పుడు అమలు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ సంఘ చాలాక్ కేతరాజు కేశవరావు, విభాగ్ సంపర్క ప్రముఖ బాలు సుబ్బారావు, జిల్లా కార్యవాహ శ్రీ ఈగ లక్ష్మయ్య, ఖండ కార్యవాహ వెంకటనాథ్, స్వయం సేవకులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

### పాస్టర్ పగడాల ప్రవీణ్‌పై జరిగిన హత్యకు నిరసనగా

# కావలి పట్టణంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సంఘాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల పాస్టర్ పగడాల ప్రవీణ్‌పై జరిగిన హత్య సంఘటనపై రాష్ట్రంలో క్రైస్తవ సంఘాలు హత్య ఎలా జరిగింది. ఎందుకు జరిగింది.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర క్రైస్తవుల పిలుపుమేరకు ఆదివారం రాత్రి కావలి క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఐకాన్ సెంటర్ దగ్గర నుంచి స్థానిక గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రార్ధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ క్రైస్తవులు, క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ నాయకులు పాల్గొని హత్యపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుంది. క్రైస్తవులపై దాడులు ఇకమీదట జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే యదార్ధంగా దేవుని వాక్యం ప్రకటిస్తుంటే ఈ దాడులు దేశానికి, రాష్ట్రానికి, క్షేమం కాదని వారు తెలిపారు. ఎంతోమంది క్రైస్తవులపై దాడులు చేసిన దేశాలు చరిత్రలో మిగిలిపోయాయని వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని పాస్టర్ పగడాల ప్రవీణ్ పై జరిగిన హత్య ఏ రాజకీయ కోణంలో జరిగిందో బయటకు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

# చిన్న మసీద్‌లో ఇఫ్తార్ విందు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చిన్న మసీదులో ఆదివారం ఉదయగిరి టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముస్లిం సోదరులు. టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఉపవాస పరులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, టీడీపీ నాయకులు సందానీ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏఎస్ పేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ సహకారంతో ఏఎస్ పేట జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో 150మందికి పైగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం యువత అధ్యక్షుడు చిరంజీవి, సంగం మండల సీనియర్ నాయకులు దాడి భానుకిరణ్, జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ పులిపాటి అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, రాపిన అనిల్, గుంజి జయరాజ్, భాను చంద్ర, ఖాజా నవాజ్, అరీఫ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రంలో ఉగాదివేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీకార్యకర్త ఏ.మస్తానమ్మ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలను శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో నిర్వహించిన ఈకార్యక్రమానికి సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ అతిథిగా హాజరయ్యారు. తెలుగునూతన సంవత్సరాది ఉగాది వేడుకల్లో భాగంగా ప్రాచాన సాంప్రదాయాలైన రంగవల్లులు, ఉగాది పచ్చడి, చిన్నారులకు వివిద వేషధారణలు గావించడం, తదితర కార్యక్రమాలతో కోలాహలంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వేణుకుమారి, లక్ష్మీనారాయణమ్మ, వాణిశ్రీ, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆశాజ్యోతిగా 'పీ-4' : ఎంపీడీఓ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం నుండి అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పయనమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. 'జీరో పోవర్టీ – పీ4' కార్యక్రమం ద్వారా ప్రజలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు అండగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే సర్వేలు పూర్తయ్యాయని, తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రయోజనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేదలకు కొత్త ఆశ చూపే ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

# ఆపస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయతను, సనాతన సంస్కృతీసాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్టాండు ఆవరణలో ఆపస్ నాయకులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపు వెయ్యిమందికి ఉగాది పచ్చడిని వితరణగావించారు. నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, స్థానిక సీఐ జి.గంగాధర్‌లు ఈ కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్నారు. ఆపస్ నాయకులు నిర్వహిస్తున్న ఉగాది సంబరాలను తిలకించి వారిని అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యపరిష్కారమే కాకుండా సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనీల్‌కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నేటితరానికి ప్రాచీన సంస్కృతిని తెలియజేసేలా తాము ప్రతిఏటా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందరిలో దేశభక్తి, జాతీయభావాలను పునరుద్ధరించేందుకు తమ సంఘం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, బిజెపి సీనియర్‌నేత కుడుముల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, ఆపస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వీ రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పీసీవీ రాఘవరెడ్డి, జి.పెంచలరెడ్డి, పి.కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, కె.పి.నారశింహారెడ్డి, అనంతసాగరం మండల ప్రధానకార్యదర్శి ఎన్.వెంకయ్య, ఉపాధ్యాయులు ఎన్.మాధవరెడ్డి, కె.వెంకటేశ్వర్లురెడ్డి, అయ్యన్న, జి.నాగేశ్వరరావు, కలిశెట్టి రవీంద్రకుమార్, ఎం.వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత ప్రార్ధనలు, మన్ కీ బాత్ కార్యక్రమం




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్ట రాజేశ్వరి, బిజెపి ఇందుకూరుపేట మండలం నాయకుడు కైలాసం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు, ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట బిజెపి అధ్యక్షులు, దువ్వూరు రామ్మోహన్‌రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలు మాల సమర్పించారు. అనంతరం కందికట్టు రాజేశ్వరి పొనక. కనకమ్మ విగ్రహానికి పట్టు వస్తం నూలుమాల సమర్పించారు. అనంతరం మంకీ బాత్ ప్రోగ్రాం ద్వారా ప్రధానమంత్రి సందేశాన్ని వీక్షించి తాము కూడా ఆశ్రమం అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు మజరా కోటపాడు గ్రామానికి ఇటీవల నిర్మించిన సిమెంటురోడ్డును శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. 74లక్షల రూపాయలతో నిర్మించిన ఈరోడ్డును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లతో కలిసి మంత్రి ఆనం ప్రారంభించారు. గ్రామస్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతుండగా 74లక్షల రూపాయల నిధులు మంజూరుకాగా ఇటీవలనే నిర్మించారు. దాంతో అనాదిగా ఆందోళనగా ఉన్న కోటపాడు వాసుల సమస్యకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, సుంకర పెంచల చౌదరి, తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు : మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ముస్లింలకు రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు అని ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ పవిత్ర మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆధ్యాతిక్మ చింతనతో, దానధర్మాలు చేస్తుండడం ద్వారా సహాయ క్షమాగుణాలు అలవరుతాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు చేపట్టే కార్యక్రమాలు యావత్ సమాజానికి ఎంతో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. నెలవంక దర్శనమియడంతో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు : మంత్రి ఆనం







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధతో కృషచేస్తున్నారని, ఆమేరకు అనేక చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని మహిమలూరులో రాష్ట్ర ప్రభుత్వసలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర మహిమట్రస్ట్ అధ్యక్షురాలు గుండ్రా పద్మావతి ఆధ్వర్యంలో ఉచితమెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా మంత్రి రామనారాయణరెడ్డి ప్రారంభించారు. గుండ్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లతో కలిసి మంత్రి రామనారాయణరెడ్డి వైద్యశిబిరాన్ని, సిమ్స్‌హిస్పిటల్స్‌వారు పంపిన క్యాన్సర్‌స్క్రీనింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వ సలహాదారు, దేశరక్షణ, పరిశోధనాసంస్థ మాజీ చైర్మన్, కేంద్రరక్షణశాఖ సాంకేతిక సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి తమ స్వగ్రామానికి సేవలందించాలన్న తలంపుతో దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, తరచూ అందరి ఆరోగ్యం కోపం మెగా వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నారని మంత్రి ఆనం పేర్కొంటూ ఆయనను అభినందించారు. క్యాన్సర్ పరిక్షలను ఏర్పాటు చేశారని, అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్యసేవలందుకోవాలని ఆయన కోరారు. క్యాన్సర్ వ్యాధిపట్ల ఆందోళనచెందరాదని, ముందుగా గుర్తిస్తే పెనుముప్పు తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరులోని సర్వజనవైద్యశాల, మెడికల్‌కాలేజిలకు అనుబంధంగా ఒక మొబైల్ క్యాన్సర్‌స్క్రీనింగ్‌పరిక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి జిల్లావాసులకు ఉచితంగా క్యాన్సర్ పరిక్షలు చేయించుకునే అవకాశం కల్పిస్తామని రామనారాయణరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలమేరకు వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఆనం వెల్లడించారు. ప్రభుత్వసలహాదారు సతీష్‌రెడ్డి ప్రసంగిస్తూ తమ ప్రాంత సమస్యలకు కలెక్టర్ పరిష్కారం చూపారన్నారు. త్వరలో సిమ్స్ వారితో మాట్లాడి ఆత్మకూరు పట్టణంలో మొబైల్‌క్యాన్సర్‌పరిక్షల వాహనాన్ని అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రసంగిస్తూ క్యాన్సర్‌స్క్రీనింగ్ పరిక్షల గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం చేయాలని ఆయన జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారిణిని ఆదేశించారు. శజబిరంలో స్త్రీలవ్యాధి నిపుణులు డాక్టర్ శిరీషాదేవరకోన, చిన్నపిల్లలవ్యాధినిపుణులు డాక్టర్ యెందేటి భరత్‌వ్యాస్, సాధారణ శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్ కె.రాజశేఖర్, శ్వాసకోశవ్యాధి నిపుణులు డాక్టర్ శ్రావణిరెడ్డి మునగాల, ఎముకలవ్యాధినిపుణులు డాక్టర్ రాచూరు వెంకటజ్యోత్స్న, సాధారణవైద్యసేవల వైద్యులు డాక్టర్ రవికిరణ్‌లు పాల్గొని ప్రజలకు వైద్యసేవలందించారు. అధికంగా ప్రజలు పాల్గొని వైద్యసేవలు పొందారు. శిబిరానికి విశేషస్పందన లభించింది. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, తుమ్మల చంద్రారెడ్డి, వేలూరు కేశవచౌదరి, తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అభివృద్ధికి అందరూ కలిసిరావాలి : మంత్రి ఆనం







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడాలేకుండా అందరూ కలిసిరావాలని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్‌సమావేశంలో మంత్రి రామనారాయణరెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం ప్రసంగిస్తూ ఈ ఏడాదికాలంలోనైనా వార్డుల అభివృద్ధికి శ్రద్ధగా కృషిచేసి కౌన్సిలర్‌గా గుర్తుండేలా ఆత్మసంతృప్తిపొందాలని ఆయన సూచించారు. ప్రతి 3నెలల కొకసారి ఆత్మకూరులో అభివృద్ధి జాతర జరుగుతుందని ఆయన పేర్కొంటూ ఆత్మకూరును అభివృద్ధి చేయడమే ప్రధానసంకల్పంగా కృషిచేస్తానని రామనారాయణరెడ్డి వెల్లడించారు. పట్టణంలో మౌళికవసతుల కల్పనకు, అందరికీ పుష్కలంగా త్రాగునీరందించేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 53కోట్ల రూపాయలు ఆత్మకూరుకు ఉన్నాయని, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో పలు ఇళ్ళు రిజిస్ట్రేషన్ కాలేదని, జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. స్తానిక జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌ను 200పడకలకు విస్తరింపజేస్తానని, అందుకుగాను త్వరలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్‌ను ఆత్మకూరుకు రప్పిస్తామన్నారు. ఆత్మకూరులో ఉన్న ఐటిఐను సంగంకు మారుస్తున్నామని, ప్రారంభానికి రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌బాబు రానున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా 100కోట్ల రూపాయల నిధులు సాధించి ఆత్మకూరును అన్నిరంగాల్లో అభివృద్ధిచేస్తానని రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సమావేశంలో 30.36కోట్ల రూపాయలతో ఆత్మకూరు మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రారంభనిల్వ 8.3కోట్లుకాగా పన్నుల వసూలు 3.43కోట్లు, ఇతర ఆదాయం 7.33కోట్లు, వినోదపుపన్ను 50వేలు, సర్‌చార్జిస్టాంప్‌డ్యూటి 1.8కోట్లు, ప్రభుత్వ నిధులు 12.3కోట్లు అంచనాగా బడ్జెట్ రూపొందించగా ఆమోదించారు. ఈసమావేశంలో స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ మహబూబ్‌బాషా, సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, పొడమేకలపెంచలయ్యాయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, కొప్పోలు రమాదేవి, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటా రెడ్డి, కోడూరు కౌసల్యమ్మ, కొండా స్వరూపారాణి, నోటి విజయజ్యోతి, తుమ్మల త్రివేణి, గుడిసంధ్య, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, కోఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం సూర్యోదయానికి ముందే నిద్ర మేల్కొని తలంటు స్నానాలు చేసి ఉగాది పచ్చడి తయారు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. తదుపరిష్ట దైవాలకు పూజలు చేసుకుని ఆలయాలకు వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉగాది పచ్చడి ఆరోగ్యరీత్యా సాంప్రదాయక పద్ధతులను తెలియజేస్తుంది. ఉగాది అనగా కలియుగ ఆరంభం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిదినాడు సృష్టి ప్రారంభమైందని అదే యుగ ఆరంభమన్నారు. క్రమంగా ఉగాదిగా రూపాంతరం చెందిందని పలువురు తెలియజేస్తుంటారు. సోమకాసురుడు అనే రాక్షసుడు వేదాలను దొంగలించి శ్రీమహావిష్ణువు తన మత్స్య అవతారంగా ఆ వేదాలను రక్షించి బ్రహ్మకు అందజేస్తాడని ఆరాడే బ్రహ్మ సృష్టికి శ్రీకారం చెప్పాడని, అదే యుగఆరంభమని ఆ ఉగాది ఏడు మనం పరంపవిత్రంగా జరుపుకుంటున్నామని పలు తెలియజేశారు. అందులో భాగంగానే స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వేద గాయత్రి ఆలయం శ్రీ విద్య పరమేశ్వరి ఆలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం తదితర ఆలయాలలో భక్తుల ఉదయాన్నే వెళ్లి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## శ్రీగంగాభవాని జలాభిషేకంలో.. కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక లతా థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలో ఉగాది పర్వదినాన నిర్వహించిన గంగమ్మతల్లి జలాభిషేకం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే పాల్గొన్నారు. పోలేరమ్మ తల్లి, గంగమ్మ తల్లి, గుడిలో వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ముందుకు సాగగా పెద్ద ఎత్తున మహిళలు బిందెలతో నీరు తీసుకొని శివాలయం వద్ద నుండి లతా థియేటర్ సెంటర్లో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా బయలుదేరారు. గంగమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. అందరికీ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చేతుల మీదుగా..

## ఆర్ఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ ఏర్పాటుచేసిన ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ముందుగా ఆయన మండల ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు క్యాలెండర్ తెలుగు ప్రజలకు చక్కగా ఉపయోగపడుతుందని తిరిగి వార నక్షత్రాలను తెలుసుకొనే విధంగా తయారు చేయడం అందులో రాశి ఫలితాలను కూడా తెలియపరచడం జరిగిందని ఆయన అన్నారు అలాగే తెలుగు సాంప్రదాయాలను కట్టుబాట్లను ఆచారాలను తెలియజేసే విధంగా రూపొందించడం సంతోషదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ బోలి గొర్ల వెంకటేశ్వర్లు సురేష్ సుబ్బరాయుడు మధు రెడ్డి మధు రెడ్డి రోశయ్య తదితరులు ఉన్నారు.

### సీవీఆర్ మధురానగర్ వద్ద

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని నిర్వాసిత గ్రామమైన సివిఆర్ మధురానగర్ నందు మజ్జిగ చలివేంద్రం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వాహకులు చేపట్టారు. మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా సర్వేపల్లి నియోజకవర్గ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల జనరల్ సెక్రటరీ మాట్లాడారు. వేసవి కాలంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. త్రాగునీటితోపాటు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేసిన 'ఏలూరు'



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలోని ముస్లిం సోదరులకు గ్రామ టీడీపీ నాయకులు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు రంజాన్ తోఫాను అందజేశారు. నెల రోజుల నుండి ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉంటూ రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులు పండుగను బాగా జరుపుకోవాలని ఉద్దేశంతో గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కట్ట పుట్టల అమ్మని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్తల




**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినాన టిడిపి సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ బత్తల చంగల్రాయులు, రేణిగుంట కరకంబాడిలో వెలసిన శ్రీ కట్ట పుట్టలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు నారాయణ ముదిరాజ్,రాష్ట్ర టిడిపి ముదిరాజ్ కన్వీనర్ పి ఎల్ రావు,ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు శంకర్,జిల్లా వీరికి ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు కురకాల్వ రామచంద్రయ్య, వాసు స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లూ చేశారు. అనంతరం వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రతి ఏడాది అమ్మవారి సేవలో పాల్గొంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వంశ పారంపర్య ధర్మకర్తలు,అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను కలసిన శాలివాహనులు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ను టిడిపి తిరుపతి పార్లమెంట్ శాలివాహన సంఘం అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం రుద్రకోటి సదాశివమును ఆయన స్వగృహంలో ఆముదాల తులసి దాస్, శాలివాహన సంఘం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి ఉగాది నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు హరిప్రసాద్, నరేష్, కృష్ణ, లోకనాథం చిరంజీవి పాల్గొన్నారు.

## తిరుచివానంపై ఊరేగిన వేణుగోపాలస్వామి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి, శుద్ధి, తోమాల, పంచాంగ శ్రావణ, అర్చన మొదటి గంట, సర్వదర్శనం, ఆంజనేయ స్వామికి మూలవర్లకు అభిషేకం, ఉత్సవర్ల సమర్పణ, శుద్ధి రెండవ గంట, సర్వదర్శన, ఉత్సవర్ల సమర్పణ, సాయంత్రం ఆలయం వద్ద వేద పండితులు మంత్రోచ్చారణ ఉగాది ఆస్థానాన్ని వేద పండితులు నిర్వహించారు, స్వామివారు తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణమా పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, భక్తులు కర్పూర హారతులు ముక్కులు తీర్చుకున్నారు, ఊరేగింపు అనంతరం స్వామి ఆలయం చేరుకున్న వెంటనే నిర్వహించారు. ఉగాది పురస్కరించుకొని మండలంలో ఉన్న ఆలయాల్లో ఉగాది ఆస్థాన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు రమేష్ బాబు, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, శబరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సర్కిల్‌తో ఇల్లు దగ్ధం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పెద్ద హరిజనవాడలో మెయిన్ స్ట్రీట్‌లో కరెంటు ఫోన్ నుంచి ఎర్త్ వైర్ తెగి కింద పడినందున కరెంట్ రిటర్న్ సప్లై వలన పక్కనే ఉన్న నిరుపేద కుటుంబం వికలాంగుడు అయినా విజులయ్య పూరి గుడిసె పూర్తిగా కాలిపోయి టీవీ, కుటుంబానికి సంబంధించిన సామాగ్రి, కట్టుకున్న బట్టలు మొత్తం కాలిపోయిన దృశ్యం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే అదే గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ తోటి రవికుమార్, తెలుగుయువత అధ్యక్షుడు తోటి మురళీమోహన్ మేము మండల విద్యుత్ శాఖ ఏ ఈ మండల తాసిల్దార్ వారికి తెలియపరచడమైనది.

## మాల కార్పొరేషన్ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ యుగంధర్ పొన్న బెంగుళూరులో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్త కన్నప్ప గుడి వద్ద అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం తేరు వీధిలో వెలిసి ఉన్న శ్రీకాళహస్తీశ్వర స్వామికి ప్రధమ భక్తుడైన శ్రీ భక్త కన్నప్ప స్వామినీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. అనంతరం భక్తకన్నప్ప కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, ఆశా కిరణ్, ఆవుల శ్రీనివాసులు, అశోక్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, రాజా, అయ్యప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.



## పూతలపట్టు కేంద్రంలో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలపై 70 ఏళ్లకు పైగా పోరాటం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రత్యామ్నాయంగా ఏది ఉండబోదని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుకే ఎం అశోక్ కుమార్ స్పష్టం చేశారు. పూతలపట్టు మండల కేంద్రం నందు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ ను జిల్లా అధ్యక్షులు లోకనాథన్, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేఎం అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు మురహరి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మురళి, చంద్రమౌళి, బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు . జిల్లా వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి, త్వరలోనే పాత్రికేయులకు ఇంటి స్థలాలు ఇప్పించడం పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మని, ఉపాధ్యక్షుడు హేమ కుమార్ ,ప్రధానకార్యదర్శి రమణ, కోశాధికారి శేఖర్, కమిటీ సభ్యులు వాసుదేవా చారి, గురునాథం, మనీ, రవీంద్రనాథ్ జర్నలిస్టుపాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షల ఆస్తి నష్టం

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల వద్ద ఆదివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లన్న సంఘటన చోటుచేసుకుంది బాధిత రైతు కథనం మేరకు పుదిపట్లకు సమీపంలో కడ చేను వద్ద వినోద్ కుమార్ రెడ్డికి చెందిన టమోటా తోట ఉంది. పక్కనే గల శ్మశాన వాటిక నుంచి నిప్పురవ్వలు ఎగిసి పడడంతో టమోటా పంటకు అంటుకుని మొత్తం పంట, రూ.3 లక్షలు విలువ చేసే రెండు ట్రాక్టర్ లోళ్లు కర్రలు, పివిసి పైపులు గేట్ వాలువులు, డ్రిప్ పరికరాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. గుర్తించిన స్థానికులు రైతుకు సమాచారం అందించగా వెంటనే రైతు వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశాడు. లేనట్లయితే చుట్టుపక్కల ఉన్న పొలాలు సైతం అగ్నికి ఆహుతి అయ్యేవి టమోటా పంట సాగు కోసం తెచ్చి పెట్టుకున్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయిందని రైతు వినోద్ కుమార్ రెడ్డి వాపోయాడు.



## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**చౌడపల్లీ రూరల్ మేజర్‌న్యూస్:** పుంగనూరు మండలం పరిధిలోని ట్రావెల్స్ బంగ్లా యందు ఆంధ్ర రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు దేవర్ల మురళి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికై అదేవిధంగా క్వారీలకు సంబంధించి మిషనరీలు మట్టి పనులకు సంబంధించి హిటాచీలు జెసిబి లు అదే విధంగా ప్రమాద బీమా కల్పించడం, దేవాదాయ శాఖ యందు చైర్మన్లు వివిధ రకాల అయినటువంటి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వందర్లకు సంబంధించిన రిజర్వేషన్లు కల్పించాలని పుంగనూరు నియోజకవర్గ ఓడ్డెర సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పుంగనూరు నియోజకవర్గం జనరల్ సెక్రటరీ, చౌడేపల్లి మండల ఉపాధ్యక్షులు డీజే కుమార్ పుంగనూరు మండలం అధ్యక్షులు ఆర్సి వెంకటరమణ మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్ర వడ్డెర కుటుంబ సభ్యులు నాగప్ప ఆదినారాయణ శ్రీరాములు మొదలగువారు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** బంగారుపాలెంలోని జయంతి గ్రామ పరిధిలో ఆదివారం ఉదయం నెల్లూరు మండలం, ఖలిజవేడు పంచాయతీ, నాసంపల్లి గ్రామానికి చెందిన శివయ్య (21) పల్సర్ మోటార్ సైకిల్‌లో జయంతి గ్రామం నుండి బంగారుపాలెం వైపు వస్తూ ఉండగా అతని ఎదురుగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆర్టీసీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ప్రమదానికి కారకుడైనాడు. ఎసై రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని పుదీపట్ల పంచాయతీ మిట్టూరుకు చెందిన గోవిందు అతని చిల్లర దుకాణం ముందర మద్యం విక్రయిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 14 బాటిల్ల అజ్మీరియల్ వి ఎస్ ఓ పి బ్రాందీని (ఆంధ్ర ప్రదేశ్) స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

**నాయుడుపేట మున్సిపాలిటీ 14 అవార్డు కౌన్సిలర్ షేక్ షబీర్**



**నాయుడుపేట, మేజర్ న్యూస్ :** ముస్లింలకు, నాయుడుపేట పట్టణ ప్రజలకు, నాయకులకు , అధికారులకు శ్రేయోభిలాషులకు పాత్రికేయులకు, సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఈద్ ముబారక్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈద్ ముబారక్‌ను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం మాత్రమే కాదనిప్రపంచ మానవాళికి అదొక స్ఫూర్తి అని అన్నారు. సర్వ మానవాళి సుఖంగా ఉండాలన్న ఆర్తి ముస్లింల ప్రార్థనల్లో కనిపిస్తుందని అన్నారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడాలన్న ఆశయం రంజాన్ పండుగలో అంతర్లీనంగా ఉన్న సందేశమని పేర్కొన్నారు.మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అన్నారు.అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని శ్లాఘించారు కఠోర ఉపవాస దీక్షలతో క్రమ శిక్షణ, దానధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్థనలతో ధార్మిక చింతన, ఐకమత్యం.ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశం అని నాయుడుపేట మున్సిపాలిటీ 14 అవార్డు కౌన్సిలర్ షేక్ షబీర్ పేర్కొన్నారు

## శ్రీకాళహస్తి జనసేన పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికుల సమక్షంలో ఉగాది వేడుకలు ఘనంగా తెలుగుతనం ఉట్టిపడేలా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ కోట వినూత చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ప్రజల తరపున ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వినుత కోటా చేతుల మీదుగా అందరికీ షడ్రుచులలో కూడిన ఉగాది పచ్చడిని ప్రసాదంగా అందించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండల నుండి ముఖ్యమైన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గాలి భానుకు ధన్యవాదాలు




**నగరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పవర్ లూమ్ నేత కార్మికులకు నెలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించడానికి ఉత్తర్వులు జారీ చేసినందుకు నేత కార్మికుల తరపున కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గాలి భాను కు సిఐటియు పెరుమాళ్ ధన్యవాదాలు తెలియజేసారు.

# జిల్లా బిజెపి అధ్యక్షుని కలిసిన అధ్యాపక బృందం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శు భాకాంక్షలు తెలిపిన పాండిచ్చేరి యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ చరణ్, ఎస్వీయూ అధ్యాపకులు డాక్టర్ ఎన్.బాలసుబ్రమణ్యం, డాక్టర్ ఢిల్లీ, ఎన్ఎసయు అధ్యాపకుడు డాక్టర్ బాలాజీ, డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ శంకర్ నాయక్, గిరి, దొరబాబు. తదితరులు.

# బొమ్మేపల్లిలో మన్ కి బాత్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఆదివారం జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో మన్ కి బాత్ కార్యక్రమం జరిగింది. మన్ కి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రాచీన కలలు గురించి, ప్రాంతీయ అభివృద్ధి గురించి విపులంగా వివరించారు. వివిధ పథకాలు వాటి అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, మహిళా సాధికారిత, వేసవి సెలవులు, పర్యావరణ పరిరక్షణ, నాయకత్వం గురించి భారత ప్రధాని వివరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాదయాత్రలో పాల్గొని రాజ్యాంగ విలువలను గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సోమశేఖర్ రాజు, మునస్వామి, తిరువల్లూరు జిల్లా కార్యదర్శి ఏకనందన్, పల్లిపట్టు మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మునియప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు



పలమనేరు, మేజర్ న్యూస్: ఉగాది పండుగ సందర్భంగా పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే ఎన్. అమరనాథ రెడ్డిని కలసి విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ తో పాటు పలువురు సీఐలు, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, సిబ్బంది ఎమ్మె ల్యేను ఆయన కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలి పారు. అదేవిధంగా బాస్ అధ్యక్షులు వి. ఎం.రూపేష్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం ఆయన్ను కలసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం సిఐ ప్రసాద్, మున్సిపల్ ఏఈ స్నేహప్రియ, జిల్లా ఏడిగ సంఘం అధ్యక్షులు దీపికా కృష్ణమూర్తి, లాయర్ జగదీష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాజా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా తులసి నాదం నాయుడుకు ఉగాది పురస్కారం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం లోని సాయి గార్డెన్ సిటీలోని తన సొంత నిధులతో భవనం నిర్మించడం జరిగింది. ఈ కళామందిరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాల బాలికలకు పెద్ద బాలశిక్ష వంటి ఎన్నో పుస్తకాలను అందించడం జరిగింది. ఆదివారం రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పి. తులసినాదం నాయుడుకు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందించడం జర్గిగింది.

# తెలుగు ప్రజలందరికీ ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు




**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలుగు ప్రజలందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలను పలమనేరు నియోజక వర్గ శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి తెలియజేశారు. ఈ నూతన తెలుగు సంవత్సరాది అందరికీ సంతోషాలను, ఆయురారోగ్యాలను తీసుకురావాలని ఆయన ఆ దేవున్ని కోరుకున్నారు.

# బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అర్చక విభాగం అధ్యక్షులుగా పి నరసింహమూర్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి క్షేత్రమునకు చెందిన పాలూరి నరసింహా మూర్తిని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని రాష్ట్ర నాయకులు మనోహర్ రావు తెలిపారు.

# ఆంధ్ర ఆర్టీసీ బస్సును ఢీకొన్న తమిళనాడు ఆర్టీసీ బస్సు

**తడ, మేజర్ న్యూస్:** పట్టణంలోని జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దింపుతున్న సమయంలో తమిళనాడు ఆర్టీసీ బస్సు అతి వేగముగా వచ్చి వెనక నుండి ఢీకొంది. దీంతో ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డివైడర్ పైకి దూసు కెళ్లింది ఈ ఘటనలో తమిళనాడు బస్ డ్రైవర్‌తో పాటు మరో నలు గురు గాయపడ్డారు. నిద్రమత్తు ప్రమాదానికి కారణంగా పోలీసులు అనుమనిస్తున్నారు. గాయపడిన వారిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో ప్రయాణికులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు తడ ఎస్సై కె కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.






# ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలందరికీలిలి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఉగాది పండుగను ఆనందంగా జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మన అందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, ఐశ్వర్యం తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను.

# ఎస్వి నర్సింగ్ కళాశాల : ముత్తురేవుల నేషనల్ సేవా పథకం




**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు గ్రామంలో యువత ఆరోగ్య సమస్యలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇంటి వద్దనే సమాచారాన్ని సేకరించి పరీక్షలు నిర్వహించి వాటి పైన అవగాహన కల్పించారు. ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలైన టైలరింగ్, ఎంబ్రాయిడరీ, ఆభరణాల తయారీపై నైపుణ్యతను పెంపొందించారు. యువతకు మానసిక వికాసాన్ని పెంచడానికి ఆటలు నిర్వహించి బహుమతులను ప్రకటించారు. లైన్స్ క్లబ్ ,ఇండియన్ రెడ్ క్రాస్, శ్రీలత మోడరన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ,ఆర్వీఎస్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుని నిర్వహించడానికి అవకాశాన్ని కల్పించిన ఆర్. వి .శ్రీనివాస్ వైస్ చైర్మన్, ఎస్ వి జి ఐ మరియు డాక్టర్ .సుజాత, డీన్ ఆఫ్ నర్సింగ్ అండ్ పారామెడికల్ సైన్స్ , నర్సింగ్ ప్రిన్సిపల్ అయిన టి . దేవి ప్రియ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజు జరగబోయే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కరపత్రాలను పంచారు.

# ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు.**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళ హస్తి నియోజకవర్గం మైనార్టీ సోదర సోదరీమణులకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా భక్తి శ్రద్దలతో అల్లాహ్‌ని ప్రార్థించి ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగ చేసుకోవాలని కోరారు.

# చిన్నారులకు దుస్తులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** లంకమిట్ట కాలనీలో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా పిల్లలకు కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ వచ్చేవన్నీ మంచి రోజులనే సానుకూల దృక్పథంతో కొత్త ఏడాదిని స్వాగతిస్తాం, కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం, మీ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ రాబోయే కాలంలో గణనీయమైన ప్రగతి సాధించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య , జనసేన నాయకులు కుమార్ మాధవ్ మహేష్, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, అరిగల వేణుగోపాల్, ఈగల బాలాజీ, గూల్లురు దాము, గూల్లూరు మేఘన, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా స్వరూపానంద గిరి స్వామికి జన్మదినం శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళ హస్తి శుకబ్రహ్మ ఆశ్రమం పీఠాధి పతులు శ్రీ విద్యా స్వరూపా నందగిరి స్వామికి జన్మదినం సంద ర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, రత్నం రెడ్డి, పేట జనార్దన్, పెరుమాళ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి వెండి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవాలయంలో స్వామి గర్భాలయం చుట్టూ ఉండే కోష్ట గణపతికి హైదరాబాద్ వాస్తవ్యులు జి హరికృష్ణ. రాధిక కోష్ట గణపతికి సుమారు 7 కేజీలు వెండి కవచంనీ సుమారు 7 లక్షలు విలుగల వెండి కవచంనీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి. అభిషేక గురుకుల్ రాజేష్ దేవస్థానానికి అప్పగించారు. అనంతరం దాతలకు స్వామి అమ్మ వాళ్ళ ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల శేష వస్త్రం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆరుగురు కోడి పందెం రాయుళ్లపై కేసు నమోదు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ఆరుగురు కోడి పందెం రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని చిత్తమాకులపల్లి పంచాయతీ సమీపంలో కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెళ్లి కోడి పందాలు పై దాడులు నిర్వహించగా బయపల్లి వెంకటరమణారెడ్డి చింతమాకులపల్లి సుధాకర్ సురేష్ రమణ చదల వెంకటరమణ బిల్లేరు నాగరాజా లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రెండు పందెం కోళ్ళు రెండు కోడి కతేలు 3600 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.



తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో..

# కోలాహలంగా ఉగాది సంబరాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మేధా ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో తెలుగు భారతిసేవాసమితి ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. సమితి ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి కవి గురజాడ అప్పారావు వేషధారణగావించి హావ భావాలు ప్రదర్శించగా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఉగాది ప్రాశస్త్యాన్ని గురించి సమితి గౌరవసలహాదారు ఎస్.వి.రమణయ్య వివరించారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి అతిధిగా హాజరై ప్రసంగిస్తూ తెలుగు సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే సదుద్ధేశంతో ఉగాది వేడుకలు నిర్వహించడం సంతోషదాయక మన్నారు. యువత తెలుగుసంస్కృతిని, తెలుగు పండుగలను తెలుసుకోవాలని, అందరూ ధర్మ బద్ధంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. తెలుగుభారతిసేవాసమితి ఉపాధ్యక్షుడు కె.వి. శేషారెడ్డికి శాంతిభూషణ్ బిరుదునిచ్చి పద్య మందారమాల జ్ఞాపికతో సన్మానించారు. అతిధులు కంచి పరమేశ్వరరెడ్డి, ప్రముఖ ఎముకుల వైద్యనిపుణులు డాక్టర్ పి.ఎస్.బి.శ్రీనివాస్, అచ్చోలు నారశింహారెడ్డి, ఏ.పి.వెంకటరెడ్డిలను ఘనంగా సన్మానించారు. మేధ, ప్రగతి, శ్రీనివాస, కరటంపాడు ఉన్నతపాఠశాల, గాంధీ జన సంఘం ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయిని వెంగమ్మట్రూప్ చిన్నారుల డ్యాన్స్‌లు, దుర్యోధన ఏకపాత్రాభినయనాలు, సుబ్బారెడ్డి హరిశ్చంద్రకాటిశీను ఏకపాత్రాభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, గౌరవసలహాదారులు ఎస్.వి.చలమయ్య, వెలిశెట్టి నారాయణరావు, ఆర్థికకార్యదర్శి ఒమ్మిన సుబ్రహ్మణ్యం, ప్రచారకార్యదర్శి కలిశెట్టి రవీంద్రకుమార్, ఉపాధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, టి.సి.వి.సుబ్బయ్య, ఓంకారం శ్రీనివాస రాజు, పెంచలరెడ్డి, కృష్ణయ్య, రఘురామిరెడ్డి, శివరామిరెడ్డి, టి.రమేష్, రజనీప్రియ, వెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.




## 'గండికోట'కు ఉగాది పురస్కారం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తెలుగు పద్యం, గద్యం, గేయం, కథా నికం, కవిత్వంతో విద్యార్థులను, సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపి స్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ఆదివారం జిల్లా కలెక్టర్ అండ్ మ్యాజిస్ట్రేట్ ఓ.ఆనంద్ గారి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగ ణంలోని తిక్కన భవన్లో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, డిఆర్వో విజయభాస్కర్ తదితరులు గండికోటకు నగదు, జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో గండికోట పర్యావరణ పరిరక్షణపై 'ప్రకృతితో స్నేహం చేయి.. చెట్టులా చిగురిస్తావు.. విశ్వావసులో నైనా నవకాంతు లతో జీవిస్తావు.. అంటూ ఆయన చేసిన కవితా గానం ఆహుతులను ఆకట్టుకుంది. గండికోట ఉగాది పురస్కారం అందుకోవడం పట్ల మండల విద్యాశాఖ అధికారి పాతపాటి వెంకటరత్నం, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామ దేవత దర్శనానికి పోటెత్తిన భక్తులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఆలయాన్ని దేవస్థానం వారు పలు రకాల కూరగాయలతో సుందరంగా అలంకరించినారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థాన కార్యనిర్వహణ అధికారి వి.గిరికృష్ణ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. క్యూలైన్లోని



భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. తెలుగు సంవత్సరాది నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కృప ప్రజలపై ఉంటుందని దేవస్థానం ఈవో తెలిపారు.



లియో క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని ఆధ్వర్యంలో

## ఫల రసాలా చలివేంద్రం ప్రారంభం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆరో డివిజన్ పప్పుల వీధి పార్క్ ఆవరణలో శ్రీ అభిరామి దేవి సమేత శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం, లియో క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని సంయుక్తంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఫలరసాల చలివేంద్రం, అన్నదాన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వేశవి కాలం దృశ్య అనేకమంది నిరుపేదలు దాహతితో ఉంటారని, అటువంటి వారి దాహార్తి తీర్చడం కోసం తాము ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ఈయెక్క చలివేంద్రం ఈ వేసవి కాలం మొత్తం సుమారు రెండు నెలలపాటు నిర్విరామంగా ప్రతిరోజు వివిధ రకాల ఫలరసాల తో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, శ్రీ అభిరామి దేవి సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి కృప కటాక్షంతో ఇంకను మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభిరామి దేవి సమేత శ్రీ అమరేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, లియో క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ సాంస్కృతిక వేడుకల్లో కావలి కూచిపూడి విద్యార్థులు

**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రభుత్వ సాంస్కృతిక మండలి వారు నిర్వహిస్తున్న శ్రీ విశ్వవస్తు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో కావలికి చెందిన జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినులు కూచిపూడి నాట్యంతో సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ వేడుకల్లో కావలికి చెందిన కూచిపూడి విద్యార్థినులు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. నాట్యాలయ కార్య నిర్వాహకులు ఎం.జమునకు ఉగాది పురస్కారాన్ని అందించడం జరిగింది.




## గ్రామ దేవత సన్నిధిలో రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవి వారి దేవస్థానం నందు ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దంపతులు ఉదయం అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులను కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ, దేవస్థాన అర్చకులు ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించి తదుపరి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనం చేసి ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఒట్టూరు సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నవాడ పాఠశాలలో ఉగాది సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా కోలాహలంగా నిర్వహించారు. ప్రాచీన సాంప్రదాయాలను అనుకరించారు. చిన్నారులకు వేషధారణలు గావించారు. ఉగాది ప్రాశస్థ్యం గురించి విద్యార్థులకు వక్తృత్వపోటీలు, తెలుగుభాష గురించి క్విజ్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతీప్రధానం గావించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మెన్ కె.లావణ్య, ఉపాధ్యాయిని ఆర్.జీవని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నెక్లేస్ను శ్రీ అమ్మవారికి సమర్పణ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి వాస్తవ్యులు వి.మీనాక్షి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 11గ్రాములు విలువైన బంగారు నెక్లెస్ భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత గోత్ర నామాలతో మల్లికార్జున స్వామికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షి తాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. దాతలు చేతుల మీదుగా బంగారు నక్లెస్ను సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు.

